తెలిసిచేసే తప్పు

ద్వివేదుల సోమనాధశాస్త్రి

ఏడాది పుత్రవాడిని ఎత్తుకుని కమల ముద్దు లాడుతూంది:—

"మావాడు డాక్టరీ చదువుతాడు! లాయిరీ చదువుతాడు? జడ్జీ అవుతాడు? ప్రొఫెసర్ అవుతాడు! లండను వెళతాడు!—అప్పుడు పాతిక వేలరూపాయలు కట్నం యిస్తేగాని పెళ్ళే చెయ్యం! ఏమనుకున్నారు?" అంటూ మురిసిపోతూంది.

ఆమె భర్త చంద్రం ఏమీ మాటాడలేదు.

"ఏమంటావు చంద్రం—మీ ఆవిడ అలా అంటోంది?" అని అడిగేను—

"ఉత్తినే అలా అంటోంది గాని యీ కాలంలోగూడా కట్నాలు తీసుకోడం ఏమిట్రా?"

"ఏం? ఎందుకు తీసుకోకూడదు? మీరు తీసుకోవచ్చా? మీవాడు తీసుకోకూడదా?" వెంటనే కమల అడిగింది.

"అవును! అదీ నిజమే మరి!" అని నే నన్నాను.

ఈ మాట విని చంద్రం అదోలా బాధపడిపోయేడు.

"అవును నే తప్పుజేసేను...కాని నాకు అప్పటికి ఏమీ తెలీదు...ఎలాగయినా కట్నం తీసుకోవడం తప్పే...నాకు పెళ్ళయేవేళకి ఆ విచక్షణాజ్ఞానం లేదు. అంత ఆలోచనాశక్తి, స్వతంత్రం లేవు. అప్పటికి నాకింకా చదువే పూర్తికాలేదు. నామాట, ఆ వయస్సులో ఎలా చెల్లుతుంది? లక్ష్యపెట్టేవాళ్లెవరు? ఎటువంటి ఆదర్శాలు వున్నా అటువంటి పరిస్థితుల్లో నెగ్గడం చాలా కష్టం—చిన్నతనంలో సరదాలు తీరుతాయని ఒప్పేసుకున్నాను. కాని అవతల పెద్దవాళ్ల మతలబులు తెలుసుకోలేకపోయేను— కట్నం తీసుకోడం నా కిష్టం లేదు—. ఇప్పుడా మాట, నిబ్బరంగా, ధైర్యంగా పైకి అనలేను!— అన్నానంటే—నువ్వెందుకు తీసుకున్నావని దెప్పుతారు— నేను తప్పుచేశాను కనక అది సమర్థించుకుందుకని 'తీసుకోండి కట్నాలు' అని మనస్ఫూర్తిగా అనలేను!... నా పరిస్థితి యిలా వుంది. ఏంచెయ్యమంటావు?...యీ కమలకూడా మాటి మాటికీ యిలాగే దెప్పుతూవుంటుంది గాని నా అభిప్రాయాలు ఏ పరిస్థితులవల్ల మారిపోయినాయో యిందులో పొరపాటు ఎవరిదో— ఎవరికి కావాలి?"

అని చంద్రం వుద్రేకంతో అన్నాడు.

అలా అనగానే అతని ఆదర్శాలేమిటో —ఎలాటి పరిస్థితులవల్ల అవి పాడయినాయో వినాలని నాకూ కుతూహలం కలిగింది.

"అయితే అదేమిటో విపులంగా చెప్పవోయ్ వింటా!" నన్నాను.

"ఎందుకు లెద్దూ! ఎవరు నమ్ముతారు? వుత్తి కాకిగోలే గాని!"

"అలా కాదు చెప్పు—"

"అయితే... అదుగో ఆ కమలని మధ్య మధ్య అడ్డపడకండా కాయాలి! లేకపోతే నా తరం గాదు!" అన్నాడు. అది విని—

"అయ్యో! నాకేం! అందాకా చెప్పుకోండి! ప్రజ్ఞ! నవ్వేవాళ్లు లేకపోతే సరి... నేనూ వింటాను!" అంది కమల.

"మధ్యని అడ్డుప్రశ్నలు వెయ్యొద్దు!"

"అలాగే"

అన్న తర్వాత చంద్రం మొదలెట్టేడు—

"నా చిన్నతనంలో - నే - నెక్కడికి వెళితే అక్కడ పెళ్లాలు పుట్టుకొచ్చేవారు! అందికే బంధువులయిళ్లకి వెళ్లడం అంటే అదేవిటో సిగ్గుగానూ, మరేవిటో సరదాగానూ కూడ వుండేది. నేను యింకా చిన్న క్లాసులు చదువుకుంటూండగానే ... మా బంధువులందరికీ వారి కుమార్తెలకు నేనే కనిపించేవాడిని. అప్పటినుంచే పెళ్లిమాటలాడడం జరిగింది. అందరికళ్ళూ నామీదే కేంద్రీకరించివుండడంవల్ల సెలవలు యిచ్చినప్పుడల్లా ఏదో ఒకమిషమీద ఎవరో ఒకరు వంతులచొప్పున వాళ్ళయిళ్ళకి తీసుకువెడుతూ వుండేవారు. నేను గుంటడినయినా, వారికి అల్లుణ్ణి అయినా, అవకపోయినా, నా ఛాన్సు బావుండేది. అల్లుని మర్యాదలతో వెళ్ళి తిరిగి వచ్చేవాడిని. - క్రొత్త క్రొత్తబట్టలతోనీ, నాకూ ఒక పెళ్ళాం వున్నదికదా అన్న నిబ్బరంతోనీ, వ్రేలి వుంగరాలతోనీ, ఇలా కుబేరుడిలా ఇంటికి వచ్చేవాడిని.

ఇందరికీ నా యీడుకి జోడు అయిన అమ్మాయిలు వుండడం, నా అదృష్టం - అటువంటి తిథి వార, వత్సర, నక్షత్రాల్లో పుట్టడం సామాన్యమా? - 'గాంధీగారు బ్రతికిన కాలంలో వుండి ఆయన్ని స్వయంగా చూశాను' అని చెప్పుకోడం కొందరికి గొప్ప. మరి కొందరికి - 'ఒకటో ప్రపంచ యుద్ధం చూశాను' అని చెప్పగుంటే గొప్ప - ఇలా ప్రతివారికి వాళ్ళవాళ్ళ కాలంలో ఫలానా గొప్ప విషయం జరిగింది అని చెప్పుకోడం గొప్ప- అలాగే నాకేమిటి గొప్పంటే-

నేను పుట్టినతర్వాతే మా బంధువుల్లో అందరికీ ఆడపిల్లలు పుట్టడం, వాళ్లందరూ యించుమించు ఒకేవయస్సుగలవారయి వుండడం, అటువంటి సమయంలోనే నేను వారందరికీ, యీడుజోడుల్లోనూ, అందచందాల్లోనూ, ఒడ్డుపొడుగుల్లోనూ, అన్నిట్లోనూ, సరిపడ్డవాడుగా కనపడ్డం జరిగినా జరగకపోయినా, ఎక్కడకెళితే అక్కడ 'ఇదుగో వీడే దీని మొగుడు' అని అనిపించుకోవడం నాకు గొప్ప -".

"ఓహోహో! ఏం వర్ణించేరండి! ఏం గొప్పలు! ఆడవాళ్ళందరూ మీకోసమే నోములునోచి పుట్టినట్టుంది! మీరేగాని మరెవరూ మొగాళ్ళు లేనట్టుంది ఆహా!" అంటూ మధ్యలో కమల ఎగతాళిచేస్తూ నవ్వింది!

"చూశావోయ్ - అందికే నే చెప్పనన్నాను - నాకోసం ఎంతమంది ఎగబడ్డారో? ఎంతమంది పోటీలు పడ్డారో దీనికేం తెలుసు?...దానికూడా కారణం వుంది చెబుతా విను -" అన్నాడు.

"ఆడపిల్లలకి పెళ్లి చేసేముందు, తల్లిదండ్రుల దృష్టులు, వాంఛలూ ఎన్నో అన్వేషిస్తూవుంటాయి. బహుశా నాపరాన్ని యివి అయివుండొచ్చు...

పుట్టగానే తండ్రికి వక్రించి తూగుటుయ్యా[illegible]నవసంచేతనూ, ఒకవేళ పె[illegible]కాపరానికి వచ్చేవరకూ ఉద్యోగం దొరక్కపోతే, యజమానిని నేనే కాబట్టి పిక్క చేతిలోనే వుంటుంది కనుక తమ కూతురి ముద్దు ముచ్చట్లకి, మూతి ముడుపులకి కించిత్తూ లోపం జరగదనిన్నీ - భర్త పోవడంచేత మాఅమ్మ మరి ఎవరితోనూ ఏకమవడానికి అవకాశంలేక కూతుర్ని బాధపెట్టలేదుకదా అనిన్నీ, కూతురు అల్లుడూ ఏకమయితే ఒంటిదయిన అత్తగారి ఆటలు సాగక చచ్చినట్టు కోడలెలా చెబితే అలా వూరుకుంటుందిఅనిన్నీ, అప్పుడు తమ కూతురు మహారాణీ అయి గృహసామ్రా

జ్యాన్ని...సర్వాధికారాలతో అనుభవించి ఏలవచ్చుననిన్నీ,—

తండ్రితద్దినాలకి తాతలఆస్తిన్నీ ... తదనంతరం తిండికి తండ్రి ఆస్తిన్నీ పుష్కలంగా వుండడంవల్లనూ, ఇరస్తా పరస్తా ఎవ్వరూ లేక ఏకచక్రంలాగ ఎటుచూసినా వారసప్పురుకు అన్నది లేకుండా ఒక్కడినే వుండడంవల్లనూ, ఆస్తి పాస్తి యిత్యాది సర్వవిషయాల్లోనూ చిక్కులుగాని, అనుమానాలుగాని యిబ్బందులుగాని కించిత్తూ లేకపోవడం వల్లనూ-

ఒకవేళ ఆడ బొడుచులు వుంటే తమ కూతుళ్ళకి అచ్చులు వేసి ఆట కట్టేస్తారేమో అని అనుకుందికి... పెళ్ళిలో మంగళహారతి పళ్లెం పట్టడానికయినా ఎవరూ లేకపోవడం వల్లనూ, తద్వారా ఆడబొట్టి లాంఛనాలు మిగులుటవల్లనూ, చిన్నతనంనుండి పెద్ద క్లాసులు చదవడంవల్లనూ, యింకా ఎన్నో యిలాటి చిల్లర మల్లర విషయాల్లోనూ, ఎన్నికగాడినయి, మన్నికగాడి నయినాను.

అసలు నాకు, - నాకేమిటి....ఎవళ్ళకయినా - సరిపడి, పనికొచ్చే ఆడపిల్లలు (కూతుళ్లు) లేని మేనమామలుంటే - చెడ్డకోపం వస్తుంది...రాదూ? మేనల్లుడు వున్నాడూ అంటే - మేనమామ డ్యూటీ - కూతుర్ని కని వాడికోసం రిజర్వు చెయ్యడమే...అది విధి! అలా లేనప్పుడు వాళ్ళ మొహం కూడా చూడకూడదు! వున్నారు! నాకూ వున్నారు నలుగురు! ఎందుకూ? బట్టతలమీద పాపిడిలాగ!

అయితే గుడ్డిలో మెల్ల అన్నట్టు ఒక మేనమామ పరువు నిలబెట్టేడు. నేనెందుకు తన చెల్లెలికి, ఉద్భవించేనో గ్రహించి అందుకున్నాడు. ఇంక అడిగారా? - ఎలాగూ వీడికిది తప్పదంటే దానికి వీడు తప్పడూ - ఓహోహో! ఇహీహీ....! అని అందరూ అనుకున్నారు. అయితే మా అత్తమాత్రం అదోలా వుండేది. అత్తకీ మామకీ మధ్య మామయ్య జంధ్యాలు తెంపుకోవడంవరకూ, అత్త నూతికి పరుగెట్టి...ఆ ఏడుపులో...నూతినీళ్లలో కొట్టుకుందామని అనుకున్నా ... కంటివెంట కారిన నీళ్లలోనే కొన్నేపు కొట్టుకొని తిరిగి వచ్చేసేది. ఆ గోల యేదో నాకు తెలీదు. ఎంచేతంటే నేనప్పుడు ఏమీ ఎరగని చిన్నవాడిని. నాకు తెలిసిందల్లా, నేనూ, మా మరదలూ, గోడలు గెంతడం, వంతులాటలాడడం, - అందరూ మీరు 'మొగుడూ పెళ్లాలంటే సిగ్గుపడిపోడం - అంతే.

పాపం మా మరో మామయ్యని చూస్తే జాలివేస్తుంది. నన్నెలాగయినా అల్లుణ్ణి చేసుకోవాలని మహా తాపత్రయపడేవాడు. ఎందరెందరో దేవుళ్ళకు మొక్కుకొని ఆడపిల్లని కనేవాడు! అయితేనేం! నన్ను అల్లునిగా చేసుకొనే భాగ్యం అతడికుండొద్దూ! ఆ ఆడపిల్ల పుట్టినప్పుడల్లా "ఇదిగో దీన్నిచ్చి పెళ్ళిచేసేస్తా!" అనేవాడు - అదేం ఖర్మమో లేక నా జాతక విపరీతమోగాని అలా అన్న వెంటనే - సఫా! ఆ పిల్ల కాస్తా "వీడికా నన్నిచ్చి పెళ్ళిచెయ్యదల్చుకున్నావు! అయ్యో! నాన్నా! నాకొద్దు బాబూ అంతకన్నా చావు నయం!" అన్నట్టుగా చనిపోయేది! మొదట్లో అది లెక్కచేయలేదు గాని అదో అలవాటు అయిపోవడంబట్టి నాకో దండం పెట్టి విరమించుకున్నాడు...ఆ తర్వాత పుట్టిన యిద్దరూ నక్షుల్లా వున్నారు! మామండీ చిత్రం. ఇంతకీ ఆ యింటి ఆడదానికీ నాకూ ఘటన లేందే? యింక మిగిలిన యిద్దరి మేనమామల వూసూ అనవసరం. నా అవసరం వేళకి యిచ్చుకోలేకపోయారు. ఆ తర్వాత ఎంతమంది లెక్కకొస్తే నేం?

వీళ్ళేయేరూ అంటే యిహను మా దొడ్డమ్మల వంశాలు. ఓహ్హో! ఉప్పులు! వాళ్ళ కూతుళ్ళ కూతుళ్ళందరూ నాకోసం పుట్టినవాళ్ళే. వీళ్ళందరూ అక్కయ్య కూతుళ్లు. అంటే పెళ్ళాం వంకవారినుండి మనకేదిపుట్టినా, మననుండి వారికేది పుట్టినా మనలో మనం యిచ్చుకున్నట్టే— పైకి పోదు! అందుచేత యిచ్చి పుచ్చుకోడాలు పైకేగాని లోనంతా కలగాపులగమే! మేనమామ కూతుళ్ళ సంబంధాలయితే యింత బంక వుండదు.

మేనమామ కూతురయితే చిన్నప్పుడు ఆటపాటల్లో ఒసే అంటే ఒరే అనడానికి జంకుతారేమో గాని యీ అక్కయ్య కూతుళ్ళు జంకరు. అంత చనువు. మొదటే నుండి అదేవిటో అక్కయ్య కూతురంటే అధికారం వస్తుంది! అలాగానే అదీ దచ్చినట్టు మనం చెప్పినట్లా చేస్తుంది. మంచినీళ్లు తేవడం మొదలు, తిడితే పడడంవరకూ వుంటుంది.

మేనమామ కూతుర్ని మొదటినుండీ చాకిరి చెయ్యమంటే అసలు లెక్కచెయ్యదు. భర్తతాలూకు తల్లిని 'అత్త

అంతర్వేది దేవాలయంవద్ద సంతానార్థినులైన స్త్రీలు.



★ తెలిసిచేసే తప్పు ★

గారూ' అని పిలుస్తుంది. మరి అక్కయ్య కూతురయితే ఒక్కొక్కప్పుడు 'అమ్మమ్మా!' అని యింకొక్కప్పుడు 'అత్తా' అని పిలుస్తుంది; అది ఆమెకు 'ఛాయిస్'.

మరదలులో గర్వం, జాణతనం, గొప్ప, అహంభావం, తక్కువమాట, చురుకుదనం, కోపం, ఉడుకుమోతుదనం వుంటే, మేనకోడలులో, వినయం, అమాయకత్వం, అణకువ, అభిమానం, భయం, మర్యాద. సహనం, శాంతం, ఓర్పు, వుంటాయి.

మా పెద్ద దొడ్డమ్మ పెద్దరికంలో నాకు ఎవరిని యివ్వడమా అన్న ప్రశ్న వస్తుంది! ఓరి బాబు! ఎంత మంది? పెద్దకూతురి హయాంలోనుండి ఆఖరి కూతురి చేతికింద వరకూ పుంజీలు! పుంజీలు! పెళ్లి కావలిస్తే ఆడపిల్లల లిస్టు! మా పెద్దదొడ్డమ్మకి తన హయాంలో ఎవరిని యిచ్చినా అందరూ మనుమరాళ్లే కాబట్టి పక్షపాతం లేదు. నాకు అంతకన్నా లేదు. అంచేత ప్రత్యేకంగా రికమండేషన్లు లాభం లేదు. అందు వలన మా పెద్దదొడ్డమ్మగారి హౌస్ క్వార్టరుకు నన్ను శెలవలకు రప్పించి, సింహాసనం మీద కూర్చోబెడితే—వంతు ప్రకారం ఒక్కొక్క అక్కయ్య వచ్చి, 'రావయ్యా అల్లుడుగారూ!' అని బాజాభజంత్రీలతో ఆహ్వానించి ఒకళ్లకన్నా ఒకళ్లు ముందుగా పందేలమీద మొదటి సీట్లు ఆక్రమించి ఉభయ ఖర్చులూ లాంఛనాలూ, భరించుకొని తీసుకు వెడుతూండేవారు. ఒకరిచ్చింది మరొకరు రహస్యంగా కనుక్కొని తృణమో పణమో ఎక్కువే యిచ్చేం అనిపించుకుందికి చూసేవారు. యీ కాంపిటేషన్‌వల్ల వండుకున్న వాడికన్నా దండుకున్న వాడే మేలు అన్నట్లు—ఇంటికి చిన్నపిల్లజమీందారులా వచ్చేవాడిని. ఏనుగూ అంబారి ఒక్కటే తక్కువ!

తీసుకువెళ్లింతర్వాత యీ అక్కయ్యత్తగార్లగోల చెప్పనలవిగాదు...

ఒకత్తో అత్తగారు—తన వూళ్లో "ఫలానా ఫలానా"అని దండోరా వేయించేది.

రెండో అత్తగారు -

"ఇదిగో మాశారా పీడే మా అల్లుడు! మా ఫలానా అమ్మాయి మొగుడు! ఎలా వున్నాడు?" అని సాక్షులకోసం అన్నట్టుగా ప్రత్యక్షం చేసేది.

మరో అత్తగారు -

"మా అమ్మాయికి సరిగ్గా యీ డూ జోడూను! చిలకా గోరింకల్లా వుంటారు!" అని చెప్పి పొంగిపోయేది!

మరొకామె -

"బంగారంలాంటి" మాపిల్లలాంటిది వాడికి మరొకర్తె ఎక్కడ దొరుకుతుంది! వాడికో అదృష్టం వుంది కాబట్టి!" అని చిన్న కళ్లతో పెద్దచూపు చూద్దామనుకుంది.

ఇలా బంధువుల్లో కావలసినవాళ్లందరూ, నా ఒక్కడికోసం వాళ్ళల్లోవాళ్లు పోటీలు పడుతుంటేగా యిహ పైసంబంధాలప్రవాహ పరంపరలకి అనిక లేదు. నా కింకా యిరవయ్యేళ్లయినా జొరబడలేదు. యిహను అదొక్కటే తరవాయి అన్నట్టు యీ పిల్లల తల్లిదండ్రులందరూ నా పెళ్లిమాటలకి మా యింటికి రావడం మొదలెట్టేరు.

నా బేరం వెయ్యిరూపాయిలనుండి ఆరంభమయింది. ఈపాటికి మూడో నెంబరు అంటూవుండేవేమో! వచ్చిన పెద్దలందరూ అన్నివిషయాలూ పెద్దవాళ్ళతోనే మాటాడినా నాదగ్గరికే వచ్చి పలకరించి పోతూ వుండేవారు. వాళ్లు ఎటువంటివాళ్లోగాని, సి. ఐ. డీల్లా - ఎక్కడ లేనివి కనుక్కొని వచ్చేవారు. ముందుగానే మా యింటివిషయాలు మాకన్నా బాగా వాళ్ళే తెలుసుకు వచ్చేవారు! ఎవరెవరు సమ్మంధాలకి వచ్చేరో! నా జీతంపాటు ఎంతలోవుందో, నా వంశం, కులం, గుణం, యివన్నీ ఎటువంటివో, యిలాంటివన్నీ తెలుసుకొనే వచ్చేవారు.

అందులో ఒకరు -

"సంసారులం! ఏదో పెద్దగా సాగలేకపోయినా మా శక్తికొద్ది, అంతటా అనవాయితీ అయింది, నయ్యి నూటపదహార్లూ, వెండికంచం, చెంబూ, ఎట్టుకొళేలూ, యిచ్చి తక్కిన లాంఛనాలు యథావిధిగా జరిపిస్తాం. డబ్బుల్లో ఏముంది. వంశం, గుణం, వీటిల్లో వుందిగాని!, మా వంశం సంగతి వేరె చెప్పనక్కర్లేదు. ఒకమారు వచ్చి పిల్లని చూసుకోండి!" అన్నారు.

"పదిహేనువందలు కట్నం యిస్తాం, వాచీ, సైకిలూ, అలకపాన్పుమీద పార్కరు పెన్నూ, పాతికతులాల, బంగవిల్లి వండి గిన్నె యిచ్చి లాంఛనోపేతంగా వివాహం జరిపిస్తాం, సరే అంటే ఫలానానాడు ముహూర్తం యిద్దరిపేరా దివ్యంగా కుది

శుద్ధమైన సువాసనగల మంచి కాఫీ
మీరు సులభంగా కొనగల ధరకు!



స్టేన్స్ ఎఱ్ఱలేబిల్ ప్యూర్ కాఫీ కొరినంతవరకు మీకు ఎన్నోకప్పుల కాఫీయగును; ప్రతి డబ్బీపై స్టేన్స్ పేరుచూచి మరీ కొనండి. స్వచ్ఛతకు అదే మీ గ్యారంటీ. స్టేన్స్ ఎఱ్ఱలేబిల్ ప్యూర్ కాఫీ తాజాగా గాలిచొరనట్లు ప్యాక్ చేయబడి ½, 1, 3, 7, 14&20 పౌన టిన్నులలో లభించును.

ప్రతియొక్కరు కొనదగు చక్కని కాఫీ!

దీ యునైటెడ్ కాఫీ సప్లై కంపెని లిమిటెడ్
కోయంబుత్తూరు, దక్షిణ ఇండియా.

కాకినాడ ఏజెంటు: శ్రీ కరణం హనుమంతరావు, ఈశ్వర నివాస్, తిరుమలరావు వీధి.
విజయవాడ ఏజెంటు శ్రీ ఎస్ పిహెచ్ మల్లప్పరాజు, మాన్యుఫాక్చరర్సు ప్రతినిధి, బకింగ్‌హాంపేట పోష్టు, విజయవాడ-2.

రింది.!" అని ముహూర్తం తేదీకూడా కైటు చేసుకు వచ్చేడు ఒకాయన.

"కుర్రవాడి కిష్టమెచ్చినంతవరకూ మా యింట్లోనే వుంచుగొని చదువు చెప్పిస్తాం! ఆ తర్వాత వెతుక్కో అక్కర్లేకుండా ఉద్యోగం వేయించే పూచీ మాది! పిల్ల ముత్యపు చిప్ప!" అని చెప్పేడు మరొక మామగారు — ఇది యిల్లరికానికి ఒక్క మెట్టు తక్కువ!

మరొకాయన పిల్లను కూడా తీసుకు వచ్చి — "తనకి ఆస్తి హద్దులు లేనంతవుంది అని, వారసులు లేరని, ఒక్కర్తే ఆడపిల్ల అని, యిల్లరికం కావాలని" చెప్పవచ్చేడు.

యింకొక ఆసామీ—

"ఈ కాలంలో చదువుకున్న వాళ్లకి పెళ్లాడాలిగాని చదువులేనివారిని పెళ్లాడకూడదని! అలా ప్రోత్సహిస్తే స్త్రీ విద్యకి అధికమవుతుందని — తన కుమార్తె మెట్రిక్కి



★ తెలిసిచేసే తప్పు ★

లేమను పాసు అయిందని"- ఆమె యిటు వంటిదని అటువంటిదని పొగిడి, ఆమె ఫొటో ఫొటో యిచ్చేడు.

ఇంకో ఆయన చాలా దూరంనుండి వచ్చి...ఏవేవో సంబంధాలు కలిపి, "మా పెద్దవాడికి పుచ్చుకున్నట్టే మీవాడికీ యిస్తాం!" అని సరిపోల్చి తెపారు పేశాను.

ఇలా ఎంతోమంది ఎన్నోరకాలుగా, మూల మూలలనుండి దూర దూరాలనుండి, పెళ్లికొడుకులకోసం భూతద్దాలతో రిసెర్చి చేసి వెతుక్కుని వెతుక్కుని నాకోసం వచ్చేరు! యిదంతా చూస్తే నా ఒక్కడి కోసం ఎంతమంది ఆడపిల్లలు పుట్టేసేరా? వాళ్ళ జనాభా ఎక్కువా? అనిపిస్తుండేది! మొత్తంమీద నా పాట మూడువేలతో ఫుల్ స్టాంపు పెట్టబడింది. యింతవరకూ పెరగడం యీ పోటీలవల్ల నేగదా - ఒక్కడి కోసం ఎందు కింత ఎగబాకడం?

ఇలా జరుగుతూ వుండగా, మా యింట్లో కూడ చర్చలూ, ముచ్చటలూ, వాదనలూ, ఆలోచనలూ, మొదలైనాయి. నా వెల ఎక్కువవుతున్న కొద్దీ మావాళ్లకి దగ్గిర బంధువులమీద, పూర్వం మాటయిచ్చినవాళ్లమీద శ్రద్ధ సన్నగిల్ల నారంభించింది. ఎవరు ఎక్కువ కట్నం యిస్తే వాళ్ల పిల్లనే చేసుకోడంలోకి దిగింది. మూడువేలమీద ముల్లు వంగినా ఆ బరువు విలువయింది కాదని వదులుకున్నారు.

నా కిదేం నచ్చలేదు - అసలు కట్నం పుచ్చుకోకూడదని నా వుద్దేశ్యం; కాని నే నేమన్నా చిన్నతనం అన్నారు. ఈ బాధ పడలేక నే పెళ్లాడనని పట్టుపట్టేను. కాని - చదువుకీ పెళ్ళికీ ముడేమిటనీ, ఏ కాలంలో జరగవలసిం దాకాలంలో జరిగి తేనే ముచ్చట అనీ, ముసిలిదయిన మా అమ్మమ్మ యిం కెన్నాళ్లో బ్రతకదనీ నా పెళ్ళి కళ్లజూసి,కళ్లు మూస్తానంటోందిఅనీ, అడ్డుపెట్టడానికి వీల్లేదని ఎన్నెన్నో చెప్పి పెళ్లికి ఒప్పించేరు. నాకు స్వతంత్రం లేదు. దేనికీ ఎదురుచెప్పే తాహతు లేదు. ధైర్యం వున్నా మాట నెగ్గేవరకూ రాలేదు. ఏమన్నా చిన్నతనంకిందే లెఖ్ఖ! అంతలా ఆలోచించడానికి యీడూ లేదు! అదీకాక - నాకు కూడా, అప్పుడప్పుడే, అమ్మాయిలవైపు చూడాలని, వాళ్లతో స్నేహం చెయ్యాలని, వాళ్లతో మాట్లాడాలని, చిన్న చిన్న జ్ఞానం కలుగుతూండేమో! పెళ్లాం, ఆ ముచ్చటా, ఆమె మా యింటికి రావడం, నేను పండుగులకి వాళ్లింటికి వెడుతూండడం ఎంతో ఆనందంగా గడుపవచ్చనీ, నా వూహ.. యింకా, సూటు బట్టలు లాగొచ్చు, సైకిలు, రిష్టువాచి, చిల్లరఖర్చులకి, అడపా తడపా, డబ్బూ, యింకా యిలాటి వెన్నో - చిన్నతనంలో అందరికీ సహజంగావుండే కోర్కెలన్నీ తీరాలంటే అదే దారి. అటువంటి దేదో వస్తేనే తీరుతాయి. లేకపోతే అప్పట్లో నా కోర్కెలన్నీ ఎలా తీరుతాయి? నామాట మరెక్కడా చెల్లదు. కాని అల్లుడివగానే మావగారి దగ్గర చెల్లుతాయి. అవి చిన్నతనం కోర్కెలని ఎవరయినా అన్నా అక్కడ చిన్నవి ముసుపుల

గొంతులో కొర

...దగ్గుకు మొదటి లక్షణము... జలుబులు పాపిష్టి దగ్గులోకి దించును...దగ్గు ముదిరి శ్వాసకోశ వ్యాధులకు దారి తీయును... ఇవి యింకనూ ప్రమాదకరమగు గుండె జబ్బులను కలుగచేయగలవు. వారముల కొలది మంచ మెక్కి, డాక్టరు చికిత్సపొందుచూ, వారముల కొలది పనికి వెళ్లలేని స్థితి కలుగును. ఇదంతా గూడా గొంతులో కొరతోనే ప్రారంభమైనది. ఆపుము: దగ్గులకు పెర్టుసిన్ టెష్నర్ చేసే పని ఇదే...కోరింత దగ్గులతో సహా అన్ని దగ్గులను ఆపును. ఇది క్షేమకరమైనది. ఇది గుణమువిచ్చును. పెద్దవారు వాడవచ్చును. పిల్లలకు వాడవచ్చును. వృద్ధులు గూడా వాడవచ్చును.

కొనుడు పెర్టుసిన్ "టెష్నర్"

అందరు కెమిస్టుల వద్దను లభించును

ఇండియాలో తయారుచేయువారు:

ఇన్‌ఫా లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 1041, బొంబాయి.

దిగువ వారితో చేసుకున్న ఒడంబడిక ప్రకారము.

ఎటెపా లిమిటెడ్. షాన్ లీచ్ టెన్‌స్టెయిన్

స్విస్ కస్టమ్ ఆండ్ ఎకనామిక్ టెర్రిటరి

ILY-11 TEL

కింద పోతాయి. అడగవలసినవాడు అల్లుడు. అలిగితే తీర్చేవాడు మావఁగారు. తప్పు లేదు. ఈ సరదాలన్నీ ముఖ్యంగా తీరాలంటే - పెళ్లి చేసుకోడంకంటే వేరే వుపాయం లేదు. ఇలాంటి ఆలోచనల ముందర కట్నం పుచ్చుకోడేఁవా? మానడేఁవా? మంచిదా? కాదా? కట్నం అంటే అర్థం ఏమిటి? - యిన్ని ఆలోచనలు రాడానికి ఆలోచించడానికి, అవకాశం కలగలేదు. ఈ సరదాలకోసం పెళ్లికి ఒప్పుకుంటేనే బావుంటుందనిపించింది.

ఈ విషయంలో నేనొక్కడినే కాదు! చిన్నతనంలో కట్నాలు తీసుకొని పెళ్లాడినవాళ్లలో చాలామంది అప్పుడు తెలియక వూరుకొని ఆ తర్వాత నాలాగే విచారిస్తూ వుంటారని నా వుద్దేశ్యం - పైకి ఏమీ నోరెత్తలేరు. కొంచెం ఆలోచిస్తే యీ తప్పు పెళ్ళికొడుకులది కాదు!... పెళ్లి చేసే పెద్దలది! - పెళ్లికొడుకు తల్లిదండ్రులది. వివేకజ్ఞానంగలవాళ్లు, అనుభవం గలవాళ్లు వద్దనాలి! పుచ్చుకోడం మానాలి!

ఉదాహరణకి చూడూ! మా అమ్మని, ఆమె తల్లిదండ్రులు కట్నం యిచ్చే పెళ్ళి చేసేరు. అప్పుడు మా అమ్మకూడా బాధపడే వుంటుంది. యీ కట్నాలు ఇవ్వడం, పోవాలని, మంచిది కాదని ఎన్నో కుటుంబాలు దీనివల్ల గుల్ల అవుతున్నాయని, ఎంతో మంది ఆడపిల్లలు కట్నాలు యిచ్చుకోనే తాహతులేక పెళ్ళిళ్లు కాక కన్యలుగానే వుండిపోతున్నారని ఆమె అనుకొనే వుంటుంది. కాని - నేను పుట్టగానే నాకు పెళ్ళిచేసే వేళకి కట్నం పుచ్చుకుంటేనే గాని పెళ్లి చేసింది కాదు! తనలాటిదే తన కోడలు కాదూ? తన తల్లిదండ్రులు బాధ పడినట్టే తన కోడలి తల్లిదండ్రులు యిబ్బంది పడరూ? అత్త ఒక యింటికోడలే అన్నట్టు అలా అనుభవించిన కష్టం మరిచిపోయి తామే ఆ పొరపాట్లు తిరిగి చేస్తూంటే, యీ కట్నాలు పోవాలి! పోవాలి అంటే ఎలా పోతాయి? యిప్పుడే మా కావు—యీ కమల' ఏముంది? తన కొడుక్కి కట్నం తీసుకుంటేనే గాని పెళ్ళి చెయ్యనంది. -

ఆమె కట్నం యిచ్చి - నన్ను పెళ్లాడి ఎన్నాళ్లో కాలేదు. కట్నం యిచ్చేముందు ఆమె తల్లిదండ్రులు పడ్డ యిబ్బందులు, కష్టం, దుఃఖం అంతా తనూ ఎరుగును, తనకికూడా అప్పుడు నేను కట్నం తీసుగొని తనని పెళ్లాడడం యిష్టం లేదు. - అయినా - అదంతా యింతలోనే మరిచిపోయింది. తను పెళ్ళిపెద్ద కాబోయేసరికి - తనకూ ఆశ బుట్టింది!

ఇది తప్పు కాదూ? ఇదా తను చెయ్యవలసినపని? యిలా వంశపారంపర్యంగా కట్నం పుచ్చుకోడం జరుగుతూంటే యిది పోతుందా? దీనికి ముఖ్యంగా ఆడవాళ్లే కారణం. వాళ్లకి వాళ్లే నష్టం కలుగజేసికుంటున్నారు! మీరు మిక్కిలి పైవాళ్లని అతిచులకనగా నేరం మోపి మాటాడతారు! అదీ కాక, మొగవాడు - ఇష్టం వుండో, లేకో, బలవంతానో ఎలాగో కట్నం ఎప్పుడూ పుచ్చుకుంటూనే వున్నాడు... అది వాడి నిరంకుశత్వమే అనండి... డబ్బు చేదు కాదు- వాడు తండ్రిఅయినా ఇచ్చేవాడుంటే పుచ్చుకుందామనే చూస్తాడు. అందులోనూ ఇస్తాం ఇస్తాం అని వస్తూంటే, పుచ్చుకోక ఏం చేస్తాడు. మరో సంగతి. ఆడపిల్లుంటే - నే పుచ్చుకున్నాను కదా... ఆడపిల్లకి ఇవ్వొద్దా...అని ధర్మబుద్ధితోనే ఇస్తే ఇవ్వొచ్చు. మరి అంత హక్కు ఆడదాని కున్నప్పుడు, ఆమెబుద్ధి ఏమయింది? ఆమె హృదయం ఏమయింది? ఆమె అనుభవం ఏమయింది? ఆమె ఎందుకు అడ్డు పెట్టకూడదు?

ఈ తల్లు లెవ్వరూ అడ్డు పెట్టలేరు. మీరు మిక్కిలి ప్రోత్సహిస్తున్నారు! ఇందులో కష్టం ఆడవాళ్ళకే బాగా తెలుస్తుంది. అంతే అనుభవించినా తిరిగి తమ పిల్లలికి తామే కట్నాలు పుచ్చుకుంటూంటే యీ కట్నాల సమస్య ఎలా పోతుంది? కాబట్టి ఆడవాళ్లు తమతోటి స్త్రీలు బాగుపడాలంటే, తమ పిల్లలకి కట్నాలు పుచ్చుకోకండా, ఇవ్వకండా పెళ్ళిళ్లు చెయ్యాలి. మగవాడు పుచ్చుకుందామన్నా నయాన్ని భయాన్ని చెప్పి మానిపించి పెళ్ళిపెద్దలనిపించుకోవాలి.

ఎక్కడయినా మొగపుట్టుక పుట్టినవాడున్నాడంటే చాలు వెతికి వెతికి వాడిమీద పడతారు. ఎవ రెంత కట్నం పాడేరో తెలుసుకొని, ఆ సంబంధం ఎక్కడ తప్పిపోతుందో అని మరో కొంత ఎక్కువ ఇస్తాం అని, ఇంకా పైని ఏవో వస్తువులు పెడతాం అని, చెప్పగుంటారు. ఒకళ్లమీద ఒకళ్ళిలా పోటీలు పడడంవల్ల అవతలవాడు- నామగోత్రాలు రెండే మిగిలినవాడయినా వాడి కెక్కడలేని తాహతూ, అంతస్తూ, గొప్ప, గర్వం, దర్జా అన్నీ వచ్చేస్తాయి. ఎవ రెంత ఇస్తామన్నా ఇంకా 'ఉఁహూఁ' లోనే వుంటాడు. వుండడూ? ఎవరిది తప్పు? పుంజాలు తెంపుగొని, కొంప మునిగిపోయినట్టు, మొగపురుగులు కరువయినట్టూ, అంత ఆత్రుత, అనువు, చూపుతూవుంటే! అలా అంత వేగిరపడి ఏదో ఒదుల్చుగుంటే చాలన్నట్టుగా అయిపోడానికి ఆడపిల్ల ఎందుకంత చులకన అయిపోయింది? మరికొన్నాళ్లు పుట్టింటో వుంటేనేం? వుండడానికి ఆమెకి హక్కు లేదా? ఆమె వారిలో అంశ పంచుకొని పుట్టలేదా? అంత బరువు ఎందుకు? - తల్లిదండ్రులకి ఆడపిల్లలయినా, మొగపిల్లలయినా ఒక్కలాటి ప్రేమే వుంటుంది అంటారు! నిజమే కాని ప్రస్తుతం జరుగుతున్న విషయాలబట్టి తల్లిదండ్రులు యీ ఆడపిల్లలిని కురుపుల్లా చూస్తున్నారు. ఎంత అసహ్యమయిన మందు అయినా సరే ఆ కాస్సేపూ ఇంద్రియాలు బిగించుకొని ఆ బాధ వదిలిపోతే చాలు అన్నట్టుగా-ఎవడో 'మగవాడు' అనిపించుకున్నవాడున్నట్టయితే చాలు వాడి యితర లక్షణాలు - మర్యాదా, ఆస్తి, చదువు, ఆరోగ్యం, వయస్సు, గుణం, గౌరవం, మొదలయినవి వున్నా లేకపోయినా, వాడికి ఏదో విధాన్ని అంటగట్టి - పిల్లని వాడితో అంపకం బెట్టి 'అమ్మ నాయినా పిల్ల కాపరానికి వెళిపోయింది, సగం బరువుతీరింది' అని నిబ్బరపడుతున్నారని అనుకోడంలో పొరపాటు వుండదు. ఆ తర్వాత తమ కన్న కడుపే ఎంత బాధపడుతుందో అని ఆలోచించకండా వున్నారు. ఇంత శత్రువుగా ఆడపిల్ల ఎందుకు మారిపోయిందో ఒకప్పుడు పిలగా అనుభవించిన తల్లికి తండ్రికి, అక్కర్లేదు. అలాగని అందరూ యిలా చేస్తున్నారని కాదు - కొందరు.

ఆఖరికి రెండు వేల అయిదుందల రూపాయలకి ఒక సంబంధం నిశ్చయపరచి నా అంగీకారంకోసం మా అమ్మ అడగవచ్చింది. నా సరదాలు తీరాలని ఎంతో కుతూహలంగా వున్నా అవి తీరాలంటే కట్నం పుచ్చుకోకండా పెళ్లి చేసుకుందికి మా అమ్మ ఒప్పుకోదని తెలిసినా కట్నం వద్దని అప్పటికి పట్టుపట్టేను. ఇవాను ఎన్ని ఆశీర్వచనాలు కావాలో అన్నీ ముట్టేయి.

కొందరు యీ కట్నాలు పుచ్చుకోడాన్ని సమర్థిస్తూ మహా విచిత్రంగా తప్పించుకుందామని చూస్తారు. కొందరికి కట్నం

(30-వ పేజీ చూడండి)

ఉచిత బహుమానం!



నం. 501 తలనూనె వుపయోగించువారి జుట్టు విరివిగా పొడుగుగా అందముగా తుమ్మెదవలె యుండును.
ఒకసీసా రు. 2-8-0; 3 సీసాలు రు. 6-8-0
ఒక్కొక్క బాటిలు కొనువారికి 15 సం॥ గ్యారంటీతో పనిచేయు రిస్టువాచి, ఒక కొత్త బంగారు వుంగరం బహుమానం యివ్వబడును. 3 సీసాలు ఒక్కసారి కొన్నవారికి నాల్గు రిస్టువాచీలు, 4 వుంగరములు బహుమానం,
ఏది నచ్చకున్నా ధర వాపస్

Saniyasi Ayurvedic Pharmacy,
(A. P. M.) Lal Kuan, Delhi.

తీసుకోనకపోతే చిన్నతనమట! గౌరవానికి, హోదాకి, మర్యాదకి, తక్కువట! అందరూ నవ్వుతారట!—

మరికొందర్ని అడిగితే—"ఆ మొగపిల్లలకి పుచ్చుకున్న కట్నంతో ఆడపిల్లల పెళ్ళిళ్లు జేస్తున్నామయ్యా! మా ఆడపిల్లల్ని ఉత్తినే పెళ్ళాడే మహానుభావు లెవరూ లేరు! మాకేం మిగిలిపోలేదు! మేమేమీ అది పడేసుకొని మేడలు కట్టుకోలేదు." అని వాదిస్తారు. ఇలాగే మా అమ్మకూడా ఎన్నో కారణాలు చెప్పింది -

"కట్నం మనకేం మిగిలిపోతుందట్రా! వెర్రివాడా? మరి నీ పెళ్ళికి ఖర్చవదూ? ఆ కట్నంవస్తే బొటాబొటిగా సరిపోతుంది, ఇంకా చేతిది తగలకండా వుండదు. కూడదంటే ఎక్కడనుండి డబ్బుతెస్తాం! నీ పెళ్ళి ఎలా అవుతుంది. ఆ కట్నంతోనే నీ పెళ్ళి అయిందనిపించాలి!" అంది.

"ఇది బావుంది! నా పెళ్ళికి, మనకయే ఖర్చులు మనం పెట్టుకోకూడదూ? మరి పెళ్ళి జరిగేది వాళ్లింటేకదా - అక్కే పెద్దఖర్చు, ఆ ఖర్చూ ఇటు మనకయేఖర్చూ, యీ రెండూ వాళ్లొకళ్ళే భరించమనడం ధర్మమా? అదీకాక మనఖర్చులు వాళ్లకి రుద్దడం ఏమిటి? ఇకేమన్నా బావుందా?" అని అడిగేను -

"అది సరే - పోనీ, తగినట్టు పిల్లకి బంగారం మనం కొనిపెట్టాలా? మరి ఆ డబ్బుతోనే కొనిపెట్టాలిగాని ఇంకెక్కడ నుండి వస్తుంది? మనకేం మిగిలిపోతుందా? వాళ్లపిల్లకి బంగారంకింద - తిరిగిఇచ్చేస్తాం!" అంది.

"ఇది మరీ బావుంది! వాళ్లపిల్ల - వాళ్ళ బంగారం! దీనికి అర్థం వుందా? వెంటనే పిల్లని మనఇంటికే పంపేస్తారు. ఆ బంగారం మనదగ్గరే వుంటుంది. మనదే. అది కావలిస్తే మనం అమ్ముకోవచ్చు. పిల్లతండ్రి అమ్ముకోగలడా? అమ్మితే మనం వూరుకుంటామా? మనం అమ్మితే వాళ్ళేమీ అనలేరు! అలా ఎందరో చేసేరు చేస్తున్నారు! బంగారం మనది కాబట్టి మనడబ్బుతోనే కొనిపెట్టాలి. వాళ్ళదగ్గర ఏ రూపాయన్నీ పుచ్చుకోకూడదు. అదీకాక మనకిరాని సొమ్ము వాళ్ళ కెక్కడనుండి వస్తుంది? అయినా - నువ్వు బంగారం పెట్టవద్దు. వాళ్ళదగ్గర కట్నం పుచ్చుకోవద్దు - అలా పెళ్ళి చెయ్యకూడదూ!" అన్నాను.

"ఇహ నీతో వాదించలేం - చెబితే వినాలి బొత్తిగా చిన్నతనం అయితే ఎలాగు? అందరూ నీపాటి తెలియకే పుచ్చుకుంటున్నారా? తెలియకే యిస్తున్నారా? అదొక ఆచారం. ఇలాటి విషయాల్లో నిన్నడగడం నాదే తప్పు. నువ్వూ వీటిల్లో జోక్యం కలుగజేసుకోకూడదు. ఆ మూడు ముళ్లూ కట్టడం అంతవరకే నీ పని, తక్కినవన్నీ మేం జూసుకుంటాం! నువ్వు నోరుమూసుకు వూరుకో!" అని కసిరి మరి వాదించలేక - నన్ను వంచి, మరేం మాటాడ్డానికి వీల్లేకండా చేసి ఏదో ఒక సంబంధానికి ఒప్పుకోక తప్పకుండా చేసింది. కాని నేనా సంబంధం ఒప్పుకోలేదు.

పరిస్థితులన్నీ నా చేతిలోనుండి మించిపోతున్నాయి. ఇంక మిగిలింది యిష్టమయిన పిల్లని ఎంచుకోవడం.అదీ జారిపోతే—అందికే మరేమీ వాదించక వూరుకున్నాను.

అని చెబుతూ చెబుతూ చంద్రం మధ్యలో ఆపేసేడు.

ఇంకా వినాలన్న తొందరతో 'మిగతాది చెప్పు!' అని నే నడిగేను.

అతను కమలవయిపు చూస్తూ...

"ఇహ చెప్పబోయేది యీమె వినకూడదు...ఆమె వుంటే చెప్పను," అన్నాడు నవ్వుతూ!

నే నేమీ అనలేక వూరుకున్నాను.

"పోనీ యీలోగా కాఫీ చెయ్యి నే పూర్తి చేసేస్తా" అని అతనే అన్నాడు.

అది విని, కోపంవచ్చి చటుక్కున లేచి ఆమె వెళ్ళిపోయింది. "యిహను చెప్పు" - అన్నాను.

'నేను కమలని చూసినపుడు చిన్న[illegible]లోనే అయినా నామనస్సు ఆమె మనస్సుతో మాటాడింది.

ఆఖరికి కమలని తప్ప మరెవ్వరినీ పెళ్లాడనని చెప్పేశాను. మాఅమ్మ కూడా మరేమీ అనకండా అక్షరాలా పదిహేనువందల రూపాయల కట్నానికి ఒప్పుకుంది. పెళ్ళి పందిట్లో ఆ శుభముహూర్తాన్ని వెండి పళ్లెంలో ఆడబ్బు గలగలా పోసేరు. తక్కిన లాంఛనాలతో సహా పెళ్లి జరిగిపోయింది.

"మూకావా అంత ప్రేమించినదాన్ని కూడా కట్నం తీసుకోకండా పెళ్లాడ లేకపోయేను..."అన్నాడు చంద్రం. ఇంతలో లోపలనుండి—

"అమ్మ బాబో..." అన్న కమలకేక విన వచ్చింది.

ఏమయిందో అని మేమిద్దరం పరుగెట్టేం. కాని—కమల నవ్వుతూ రెండుకప్పులలో కాఫీ తెస్తూంది.

"ఎందుకలా అరిచేవు!" అని అడిగేడు చంద్రం.

"—మీకవిత్వం, మీ వర్ణన,...వింటే మొహం తిరిగినట్టయింది...కొంచం తేరుకున్నాను...అంతే?... యిదిగో చిత్తగించండి." అని నవ్వు ఆపుకొని చెబుతూ కాఫీ యిచ్చింది.

"ఎంత వెటకారంగా వుంది?...అందికే చెప్పనన్నాను..." అన్నాడు.

"పోనీ అయిపోయిందిగా కడతేర్చు" అన్నాను.

"నా పెళ్లయిపోయింతర్వాత తక్కిన బంధువులందరికీ ఎక్కడ లేని కోపాలూ వచ్చేయి.

మాటలు మా నేసినవాళ్లు కొందరు—

'మాపిల్లకేం మొగుడు దొరక్క పోతాడా' అని కొందరు.

'ఈకట్నంపోస్తే వీడికన్నా మంచివాడే దొరుకుతాడు!' అని యింకొందరు.

'అబ్బే ఏదో చిన్నప్పుడు వూరికనే వచ్చేవాడుగాని మేం మొదటినుండి మా పిల్లని వాడికిద్దామనుకోలేదు' అని కొందరు.

"మాపిల్లకి యీడుకాదు"అనికొందరూ -

"మాపిల్ల వాడిని నచ్చిందికాదు" అని కొందరు -

ఇలా తలోకరూ తలోకలా నచ్చచెప్పుకొని, సమర్థించుకొని మనశ్శాంతిని పొందేరు.

ఇంతమంది తమపిల్లలకోసం నన్ను బేరం ఆడడం మొదలెట్టేరు. నే నేం లక్షాధికారినా! మహాపురుషుణ్ణా! నాకోసం ఎందు కింతమంది పోటీలు పడాలి? యీవిషయం ఎవరితోనన్నా అంటే "ఆడపిల్లలుంటే నీకే తెలుస్తుంది. పెళ్ళిచెయ్యడంఎంత కష్టమో!" అంటారు. కాని యిందువల్లనేకదా పెద్ద వాళ్ళకి ఈ కట్నాలమీద ఆశ లావయింది? ఆ వయస్సులో నే నేం చేయగలను?...యీ కారణాలన్నిటివల్లా - నేను కట్నం తీసుకొనక తప్పిందికాదు! ఏమంటావు?... చెప్పు! ఎవరిది తప్పో? నాదా? ... పెద్ద వాళ్ళదా?" ★

బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుదూచి మోసపోవద్దు.ఆది తాత్కాలికము మానువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము ఇచ్చును. ఉన్మాదము, తలనొప్పి తగ్గిరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగానెరసివుంటే ఒక సీసా రు. 3-8-0. 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H. O) P O Rajdhanwar (H. Bagh).